మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 8.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 334 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline








మెదక్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన కేసీఆర్ ప్రచారసభకు పెద్దసంఖ్యలో తరలివచ్చిన జనం



కామారెడ్డిలో నిర్వహించిన రోడ్‌షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జైకొడుతున్న ప్రజలు

# రైతుల పాలిటి శాపం కాంగ్రెస్

## ఎన్నికల తర్వాత రైతుబంధు ఎత్తిపోవుడే: కేసీఆర్ హెచ్చరిక

- రాష్ట్ర ఖజానా సొమ్మంతా ఎక్కడికి పోతున్నది?
- జనవరి పింఛన్ ఇయ్యకుంట మోసం చేసిండ్రు
- కరెంటు కోతలతో ఉన్న పరిశ్రమలు పోతున్నయ్
- జిల్లాలు ఉండాలంటే బీఆర్ఎస్‌కే ఓటెయ్యండి
- తెలంగాణ అస్థిత్వానికి బీఆర్ఎస్ శ్రీరామరక్ష
- దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీ బీజేపీ
- బీజేపీకి ఓటేస్తే పెట్రోల్ ధర 'చార్‌సౌ పార్'!
- రఘునందన్ అబద్ధాల పుట్ట.. మోసపోవద్దు
- ప్రజాసేవ కోసమే ఎన్నికల్లోకి వెంకట్రామిరెడ్డి
- కామారెడ్డి, మెదక్ బస్సుయాత్రలో కేసీఆర్

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): రైతుబంధుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర చేసిండని, రాష్ట్రంలో ఇక రైతుబంధు కథ ఖతమైనట్టేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో డబ్బులు వేస్తామని చెప్పి మళ్లీ ఆయనే ఎన్నికల కమిషన్‌కు చెప్పి బ్యాన్ చేయించిండని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆవేదన 2వ పేజీలో

*ఈ ప్రభుత్వం కొత్త హామీలను అమలు చేయకపోగా, గత ప్రభుత్వం మెదక్ జిల్లాకు మంజూరు చేసిన వాటినీ రద్దు చేస్తున్నది. మెదక్‌కు 100 పడకల దవాఖాన తెస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకలకు కుదించింది. ఏడుపాయల జాతర బ్రహ్మాండంగా జరగాలని 100 కోట్లు మంజూరు చేస్తే.. దాన్నీ తీస్కుపోయింద్రు. మెదక్ అభివృద్ధికి 50 కోట్లు, రామాయంపేటకు రూ.25 కోట్లు మా ప్రభుత్వం మంజూరు చేస్తే వాటినీ కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసింది.* - కేసీఆర్



## అర్హులకు మాత్రమే రైతుబంధు ఇస్తం

మంగపేట, మే 7: రైతుబంధు ఇక నుంచి అర్హులైన వారికే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. గతంలో బంజరు భూమూలకు సైతం రైతుబంధు ఇచ్చారని, ఎన్నికల కోడ్ ముగిశాక రైతుబంధుకు సంబంధించి విధివిధానాలు రూపొందించి, ఆ మేరకు పంట పెట్టుబడి ఇవ్వాలనే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

### కోటి ఎకరాలకు కోత ఖాయం

పంట వేస్తేనే రైతుబంధు సాయం 5



800 కోట్ల స్కామ్‌లో
### ఖర్గే అల్లుడు

అనర్హుల నుంచి కోట్లు తీసుకొని ఎంబీబీఎస్ సీట్లు

సీబీఐ, లోకాయుక్తకు బీజేపీ నేత ఫిర్యాదు 6

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినట్టు ఆరోపణలు

సంక్షోభంలో హర్యానా
### బీజేపీ సర్కార్

ముగ్గురు స్వతంత్రుల మద్దతు ఉపసంహరణ 6

ఇప్పటికే జేజేపీ తెగదెంపులు

మైనారిటీలో సైనీ ప్రభుత్వం

### 'ఫ్రీ బస్సు'తో పొట్ట కొట్టింద్రు

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెడుతాం

దాస్యం వినయ్‌భాస్కర్‌తో ఆటోడ్రైవర్ స్వామి 5

మేడిగడ్డను పరిశీలించిన
### ఘోష్ కమిషన్

వివరాలు సేకరించిన సభ్యులు, నిపుణుల బృందం 9


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 63 | Ex Farm Live Bird kg 140 | Dressed with Skin kg 235 |
| | Retail Live Bird kg 162 | Skin Less kg 267 |

Conditions Apply.
Issued in the interest of consumers






జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఆరవల్లిలో నేల వాలిన మక్కజొన్న పంటను చూపుతున్న రైతు రాజేందర్, కరీంనగర్ జిల్లా చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న మహిళా రైతు

# గాలివాన బీభత్సం.. అన్నదాత ఆగమాగం

- పలు జిల్లాల్లో భారీ వర్షం.. అపార నష్టం
- నేలవాలిన పంటలు.. నీటిపాలైన ధాన్యం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లరాసులు
- నేల కూలిన చెట్లు.. విరిగిన విద్యుత్తు స్తంభాలు
- ఈదురుగాలులకు ఎగిరిపోయిన ఇండ్ల కప్పులు
- గోడకూలి ఇద్దరు.. పిడుగుపాటుకు ఒకరు మృతి

నమస్తే తెలంగాణ, న్యూస్‌నెట్‌వర్క్: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో అన్నదాతకు అపారనష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు, నింపిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. పండ్లు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. మామిడి కాయలు నేలరాలాయి. ఈదురుగాలులకు పలుచోట్ల ఇండ్ల పైకప్పు రేకులు ఎగిరిపడ్డాయి. విద్యుత్తు స్తంభాలు, భారీ వృక్షాలు నేలకూలాయి. పలుచోట్ల పిడుగులు పడటంతో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. రహదారులపై భారీ వృక్షాలు నేలకూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు 8వ పేజీలో

### నడి వేసవిలో రికార్డు వాన

హైదరాబాద్‌లో 3 గంటలపాటు వర్షం

శేరిలింగంపల్లిలో 10.8 సెం.మీ 8

ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

వచ్చే ఐదు రోజులు మోస్తరు వర్షాలు

# బీజేపీపై డౌట్ మార్కెట్ డౌన్!

## దలాల్ స్ట్రీట్‌లో డైలమా

బీజేపీ విజయావకాశాలపై సందేహం

రోజురోజుకూ పడిపోతున్న సెన్సెక్స్

5 రోజుల్లో 1500 పాయింట్ల పతనం

18 రోజుల్లో 20 లక్షల కోట్లు ఆవిరి

3 దశల పోలింగ్‌లో తగ్గిన ఓటింగ్ 6

200 సీట్లు దాటవన్న వార్తలకు బలం

ఆర్థిక నిపుణుల అంచనాలూ ఇలాగే

వీఐఎక్స్ ధ్రువీకరణ.. 18%కి ఇండెక్స్

మదుపర్లలో భయం.. పెట్టుబడులు వెనక్కి

మోదీతో పన్నుల మోత తప్పదని భయం



### మోదీ జడుపు మాటలు

- మళ్లీ 370 ఆర్టికల్ వస్తది
- అయోధ్య రామాలయానికి బాబ్రీ తాళాలు వేస్తరు
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లన్నీ తీసి ముస్లింలకు ఇస్తరట
- రాజ్యాంగాన్ని మారుస్తరు
- అసాధ్యాలు వల్లిస్తున్న మోదీ



# మేం బూతులు మాట్లాడుతం

## మీరే ప్రసారం చేయొద్దు

మీడియాకు సామాజిక బాధ్యత లేదా?

మా మాటలను టీవీ చానళ్లలో చూపించేవారిని జైల్లో పెట్టాలి

ఒక్కరిద్దరిని లోపలేస్తేనే దారికొస్తరు

చంద్రబాబు నా గురువంటే.. బుడ్డిమీద తంతా: సీఎం రేవంత్

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): రాజకీయాల్లో ఉన్నవారు బూతులు మాట్లాడటం తప్పు కాదని.. ఆ మాటలను టీవీ చానళ్లు ప్రసారం చేయడం తప్పని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓ టీవీ చానల్‌కు ఆయన ఇచ్చిన 5వ పేజీలో

# మనం కాడి పారేసినమా?

## కాంగ్రెస్ అంతర్మథనం



ఎన్నికల బరిలో వెనుకబడిపోయినం

సర్వేలు ఆశాజనకంగా కనిపిస్తలేవు

అధికారంలో ఉండీ ఎందుకీ పరిస్థితి?

ఎందుకు సీరియస్‌గా తీసుకోవట్లేదు?

రాష్ట్ర నేతలకు కేసీ వేణుగోపాల్ చీవాట్లు!

రాజనర్సింహ, కోమటిరెడ్డిపై ఆగ్రహం

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): 'ఈ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ వెనుకబడింది. ఇక్కడి సర్వే నివేదికలు ఏ మాత్రం ఆశాజనకంగా కనిపించటం లేదు. రాష్ట్రంలో అధికారంలో ఉండీ ఈ పరిస్థితి ఎందుకొచ్చింది? అసెంబ్లీ ఎన్నికల జోష్ తగ్గడానికి కారణమేమిటి? ఎంతో కీలకమైన ఈ ఎన్నికల పట్ల ఎందుకింత నిర్లక్ష్యం? ఎమ్మెల్యేలు, మంత్రులు ఎందుకు సీరియస్‌గా తీసుకోవటం లేదు? ఒకరిద్దరు తప్ప ఇతర మంత్రులు మొక్కుబడి ప్రచారానికి పరిమితం అయినట్టు మాకు సమాచారం ఉన్నది' అని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు 5వ పేజీలో

# కోతల్లేకుండా కరెంటిస్తున్నం

రాష్ట్రమంతటా నిరంతరాయ విద్యుత్తు

పెరిగిన డిమాండ్‌కు తగినట్టుగా సరఫరా 5

సీఎంను భయపెట్టాలని బీజేపీ చూస్తున్నది

సెక్యులర్ పదాన్ని తొలగించేందుకు కుట్ర

కులగణన ఆధారంగానే ఆస్తులు పంచుతం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లో ఎప్‌సెట్ పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

# కరెంట్ కట్

## రాత్రి దాకా ఎప్‌సెట్

తొలిరోజు పరీక్షకు విద్యుత్తు అంతరాయం

కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లోని పలు కేంద్రాల్లో 50 నిమిషాల దాకా ఆలస్యం

జనరేటర్లతో ఎగ్జామ్ నిర్వహించిన సిబ్బంది

విద్యార్థుల అవస్థ.. తల్లిదండ్రుల ధర్నా

అదనపు సమయం కేటాయించిన అధికారులు

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ) / తిమ్మాపూర్ : ఎప్‌సెట్ (ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్ష నిర్వహణలో గందరగోళం నెలకొన్నది. తొలిరోజు మంగళవారం అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షకు ఆటంకాలు ఎదురయ్యాయి. వీటన్నింటికీ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. రాష్ట్రంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకొంటున్నా పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేపట్టలేదు. వర్షం, ఈదురుగాలులను ఎదుర్కొనేందుకు ఎలాంటి చర్యలకు సిద్ధం కాలేదు. ఫలితంగా ఎప్‌సెట్ నిర్వహణలోని పలు పరీక్ష కేంద్రాల్లో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆయా కేంద్రాల్లో జనరేటర్, యూపీఎస్ వెలుగుల్లోనే పరీక్షను ఆలస్యంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాలలోని అయాన్ డిజిటల్ సెంటర్‌లో మధ్యాహ్నం రెండో సెషన్ పరీక్ష 55 నిమిషాల పాటు ఆలస్యంగా జరిగింది. వర్షం రాకతో పరీక్ష కేంద్రంలో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఆ తర్వాత జనరేటర్ ఏర్పాటు చేసినా పక్కనే పిడుగు 5వ పేజీలో